క్లుప్తంగా

నేడు నేరెడుగొమ్ము ఎంపీపీ ఎన్నిక

చందంపేట : నేరెడుగొమ్ము మండల ఎంపీపీని శుక్రవారం ఎన్నుకోనున్నట్లు ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. గతంలో ఇక్కడ ఎంపీపీగా, వైస్ ఎంపీపీగా పని చేసిన వారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో ఆ పదవులు ఖాళీ అయ్యాయి. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నేరెడుగొమ్ము ఎంపీడీఓ కార్యాలయంలో సభ్యుల సమక్షంలో ఎంపీపీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ : పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన పచ్చ వెంకటరత్నం గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆయన భార్య జయ వెంకటరత్నం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నల్లమోతు సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర : మండలంలోని పెద్దవూర 33/11 సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ తుంగతుర్తి ఫీడర్ కింద చెట్లకొమ్మలు తొలగించటానికి శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ బి దాసయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి ఫీడర్ పరిధిలోని తుంగతుర్తి, చింతపల్లి, చింతపల్లితండా, లింగంపల్లి తదితర గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

గుర్రంపోడు : మండలంలోని కొత్తలాపురం గ్రామంలో నడ్డి వెంకటయ్య చెందిన ఆవు గురువారం విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైరు తగలడంతో మృతిచెందింది. ఆవు విలువ రూ.80వేలు ఉంటుందని తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు వెంకటయ్య విద్యుత్ అధికారులను కోరారు.

డీడీల వాపస్ నిర్ణయం హర్షణీయం

మాడుగులపల్లి : గొర్రెల యూనిట్ల కోసం గత ప్రభుత్వంలో డీడీలు చెల్లించిన గొల్లకురుమలకు డీడీలు వాపస్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఆ పార్టీ మండల నాయకుడు సతీష్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి డీడీలు చెల్లించిన గొల్లకురుమలకు డబ్బులు వాపస్ ఇస్తే ఇబ్బందులు తీరతాయన్నారు. మళ్లీ పథకాన్ని కొనసాగిస్తే ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. గొల్లకురుమలకు గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సైదులు, నాయకులు

మాడుగులపల్లి : మండల కేంద్రంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జెడ్పీటీసీ కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, నాయకులు కట్టా సిద్ధార్థరెడ్డి, ఆరూరి నరేష్, నాగిరెడ్డి, వెంకటయ్య, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జగన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. అతడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి జగన్ భార్య నాగమణికి అందజేశారు. ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

మండు వేసవిలో నిండుకుండలా..





మండలంలోని పెద్దపాడు (కేశవాపురం) వాగు మండు వేసవిలో జలకళను సంతరించుకుంది. పదిరోజుల క్రితం చుక్కనీరు లేకుండా కనిపించిన వాగు.. ప్రస్తుతం నిండు కుండను తలపిస్తోంది. వారం క్రితం ఎగువ కురిసిన వర్షాలకు వరద వచ్చి కేశవాపురం- దాచారం మధ్య చెక్‌డ్యాం నిండి ప్రవాహం దిగువకు వెళ్తోంది. మొన్నటి వరకు వాగులో నీరు లేక పశువులు, జీవాల పెంపకందారులు తీవ్ర అవస్థలు పడ్డారు. బోర్లు సరిగా పోయక స్థానిక రైతులు దిగాలు చెందారు. మేలోనే వర్షాలు కురిసి వాగుకు వరద రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం నిండడంతో భూగర్భ జలాలు పెరిగి సాగుకు ఇబ్బంది ఉండదని అంటున్నారు. ఆయకట్టులో నార్లు పోసుకునేందుకు సిద్ధమవుతున్నారు. -మాడుగులపల్లి

నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే బాలునాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : నిరుద్యోగుల సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టభద్రులకు ద్రోహం చేశాయన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన బీజేపీ, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిరుద్యోగుల కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఎంఏ సిరాజ్‌ఖాన్, కొర్ర రాంసింగ్, వడ్త్య దేవేందర్, ఎండీ యూనూస్, శిరందాసు కృష్ణయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

చింతపల్లి : మండల పరిధిలోని బట్టుగూడెంలో శ్రీలక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, యాదయ్యగౌడ్, శత్రుఘ్నరాజ్, శ్రీనివాస్, రవినాయక్, పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



దేవరకొండ : రిటైర్డ్ ఉద్యోగులను ఓటు వేయాలని కోరుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ: ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు యువతను మోసగించిన పార్టీలే అని దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందన్నారు. యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఈ ఎన్నికల్లో డిపాజిట్ దక్కడం కూడా కష్టమేనన్నారు. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికీ ప్రజల్లో మాత్రం లేనట్టేనని ఎద్దేవా చేశారు. అనంతరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాధవరం సునీత, నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రమావత్ దస్రునాయక్, టీవీఎన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వల్లపురెడ్డి, లోకసాని తిరుపతయ్య, రాజినేని వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

ఆచరణకు అమలు కాని హామీలిచ్చి న కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తుల సీరాం, హరిదాస్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

మిర్యాలగూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని గురువారం విశ్రాంత ఉద్యోగులతో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడి రాజీవ్‌సాగర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ, అన్నబీమోజు నాగార్జునచారి, పశ్యాం శ్రీనివాస్‌రెడ్డి, గుడిసె దుర్గాప్రసాద్, రఘుమారెడ్డి, వల్లపు రామస్వామి, వీరానాయక్, ఎండి.షోయబ్, ఘంటా శ్రవణ్‌రెడ్డి, పందిరి వేణు, గుండెబోయిన చందుయాదవ్, మాజంఅలీ, హబీబ్, దయాకర్‌రెడ్డి వెంకట్, పాల్గొన్నారు.

తెలంగాణలో భవిష్యత్ అంతా బీజేపీదే

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్



పెద్దవూర : సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్



దేవరకొండ : ఆత్మీయ సమ్మేళనంలో మట్లాడుతున్న ఈటల రాజేందర్

పెద్దవూర : తెలంగాణ రాష్ట్రంలో రేపటి భవిష్యత్ అంతా బీజేపీదే అని మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి 12 సీట్లు రావడం ఖాయమన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్‌నేత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, అనిల్‌కుమార్, పాల్తీ శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

దేవరకొండ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. గురవారం దేవరకొండలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓటేస్తే నోటిఫికేషన్లే ఉండవన్నారు. దేవరకొండ నియోజకవర్గ పట్టభద్రులు బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి, నాయకులు సుభాష్ చంద్రజీ, భాష, సురేష్, లాలునాయక్, అంకూరి నరసింహ, మల్లేష్‌నాయక్, చెనమోని రాములు, వానం నరేందర్‌రెడ్డి, వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి దేవాలయంలో ఈటల పూజలు

చింతపల్లి : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి నాథుడి దేవాలయంలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో పాటు నల్లగొండ, కరీంనగర్ ఎంపీ అభ్యర్థులు సైదిరెడ్డి, వెంకటేష్ గుప్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు.

ఘనంగా ముత్యాలమ్మ జాతర



అమ్మవారి సిరిమాను ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని ముత్యాలమ్మ అమ్మవారి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహించి సిరిమాను ఉత్సవంలో వందలాది మంది భక్తులు హాజరై తిలకించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాను ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతీరాంనాయక్, రవితేజ, నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, పడిగపాటి పెదకోటిరెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాలలక్ష్మీ సత్యనారాయణ, నాగుల్‌మీరా, సోమయ్య, నాగి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రఫి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని ఎంఈఓ తరిరాము అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఆయన పాఠ్య పుస్తకాలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం స్త్రీ శక్తి భవనంలో యూనిఫాంల తయారీని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ టౌన్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మున్సిపాలిటీలోని 13 పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ఆదేశించారు. గురువారం పట్టణంలోని బకల్‌వాడీ, బాలికల ఉన్నత పాఠశాల, తాళ్లగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్, నాగార్జున డిగ్రీ కళాశాల,, ఈదులగూడెం ప్రభుత్వ పాఠశాల, సుందర్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉన్నప్పటికి ఏమైన ఉంటే దానిని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఎన్నికల రోజున అన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద నీటి వసతిని కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా పారిశుద్ధ్య సిబ్బంది పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో శుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణతో పాటు బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు దళిత, బహుజనుల మహాకూటమి సమావేశం

మిర్యాలగూడ టౌన్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా దళి, బహుజనుల మహాకూటమి సమావేశాన్ని గురువారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ కూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్‌కుమార్, పోకల రవికుమార్, మంద శ్రీను తెలిపారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆ కూటమి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ పాకల కిరణ్‌కుమార్ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బొంగరాల వెంకటయ్య, తలకొప్పుల సైదులు, ఆలంపల్లి నాగేశ్వర్‌రావు, గూడపూరి కిరణ్, ప్రవీణ్, సురేష్, మురళి, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ విత్తనాలు

అడవిదేవులపల్లి : దామరచర్ల పీఏసీఎస్‌లో సబ్సిడీపై రైతులకు అందించే విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి అర్చన తెలిపరు. గురువారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ జీలుగ విత్తనాలు 30 కేజీల బ్యాగుకు రూ.1,116, జనుము 40కేజీల బ్యాగుకు రూ.1,448 వరకు అందుబాటులో విత్తనాలు ఉన్నాయని, విత్తనాలు అవసరం అనుకునే రైతు భూమి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డుల జీరాక్స్‌లతో పాటు దామరచర్ల పీఏసీఎస్‌కు వెళ్లి విత్తనాలను తీసుకోగలరని కోరారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్రంపోడు : రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు మండలకేంద్రంలోని ఆగ్రోస్ సెంటర్‌లో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. జీలుగ విత్తనాలు 30 కేజీల బస్తా రూ.1116 లు, జనుము 40 కే జీలు బస్తా రూ.1448లకు విక్రయించనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, పట్టాదార్ పాసుపుస్తకాల జీరాక్స్‌లు కాపీలతో క్లస్టర్ విస్తరణాధికారుల వద్ద ఆన్‌లైన్‌లో పర్మిట్ చేసుకుని కాపీ తీసుకోవాలని కోరారు. ముందుగా పచ్చిరొట్ట పంటలు సాగు చేసుకుని భూమిలో కలియదున్నుకొంటే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



త్రిపురారం : వేంకటేశ్వస్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

త్రిపురారం : మండలంలోని బొర్రాయిపాలెంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్ల కల్యాణం గురువారం గ్రామస్తులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ బిట్టు వసంత రవి కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సంజయ్ త్రిపాఠి, యాజ్ఞిక నిర్వహకులు శ్రీమాన్ డంయాల ఫణికుమారచార్యుల సమక్ష్యంలో స్వామి, అమ్మవార్లకు తిరు కల్యాణ మహోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా అల్వాల పాడు, సత్యం పాడు తండా, అప్పలమ్మ గూడెం, చెన్నాయి పాలెం, రాజేంద్ర నగర్, మంగళి తండా, లోక్యా తండా, రూప్లాతండా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నవీన్ కుమార్, బిట్టు వసంత రవి కుమార్, కర్నాటి లింగారెడ్డి, తుమ్మల శేఖర్ రెడ్డి, సత్యం, సారెడ్డి జానకిరాం రెడ్డి, సునిత వెంకట్ రెడ్డి, దర్మకర్తలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మొండికత్తి గురువయ్య, ధనావత్ నీమా నాయక్, సారెడ్డి సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంతారెడ్డి, కలకొండ సైదయ్య, పెద్దబోయిన మల్లయ్య, నక్కల సైదయ్య, దనుంజయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హాలియా : పట్టణంలోని సాయిప్రతాప్‌నగర్ కాలనీలో శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీదేవి,భూదేవిల కల్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానాచార్యులు గోవర్ధన రాఘవాచార్యుల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి తిరు కల్యాణోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమానరేందర్‌రెడ్డి సహకారంతో భక్తులకు మహా అన్నదానం చేయగా దాత దాచిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ. 10వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, నామాని సుధాకర్, వెంకటేశ్వర్లు, తిరుపతినాయుడు, శ్రీనివాస్ గౌడ్, పేరూర్ గోవిందు, కోటయ్య, కొండల్, భాగ్య, సరస్వతి, అరుణ, చంద్రకళ, కృష్ణవేణి పాల్గొన్నారు.

చెరువు శిఖం భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



కృష్ణారెడ్డి కుంటను పరిశీలిస్తున్న ఆర్డీఓ

మిర్యాలగూడ : ఎవరైనా చెరువు శిఖం భూములను ఆక్రమించి అందులో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని కృష్ణారెడ్డి కుంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కుంట 18.20 ఎకరాల్లో ఉండాల్సి ఉండగా 11 ఎకరాలకు పైగా ఆక్రమించి సమీపంలోని రైతులు సాగు చేస్తున్నారని, అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఇటీవల తనకు కొంతమంది ఫిర్యాదు చేశారని తెలిపారు. చెరువు శిఖం భూములు కబ్జా కాకుండా ఐబీ అధికారులు హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

'చెరువు మట్టిని తోడేస్తున్న కాంగ్రెస్ నాయకులు'

మిర్యాలగూడ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చెరువుమట్టిని కాంగ్రెస్ నాయకులు తోడేస్తున్నారని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌తో కలిసి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి చెరువు, రుద్రారం, వెంకటాద్రిపాలెం చెరువుల్లో వేలాది ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని ఆరోపించారు. చెరువును కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ప్రధాన నాయకుడి కనుసన్నల్లో ఈ అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతుందన్నారు. కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువు మట్టి అక్రమ దందాకు చెక్ పెట్టాలని లేనట్లయితే బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నాట్కో ట్రస్ట్ సేవలు అభినందనీయం



మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సభ్యులు

నాగార్జునసాగర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నాట్కో ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని బీసీ స్కూల్ ప్రిన్సిపాల్ రజనీకాంత్ అన్నారు. గురువారం నాట్కో ఫార్మా కంపెనీ సామాజిక సేవా కార్యక్రమాల విభాగం నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ స్కూల్‌లో రూ.60 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లు, బాత్రుములు, ప్రహరి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ నవీన్, సురేందర్‌రెడ్డి, నాట్కో ట్రస్టు ప్రతినిధి జీ.ఎల్.ఎన్.రావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

హాలియా : ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే నిరుద్యోగులకు, పట్టభద్రులకు అండగా ఉంటారని, వారి కోసం పోరాటం చేస్తారని జాతీయ కాంగ్రెస్ అదివాసీల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బెల్లయ్య నాయక్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణగౌడ్, భాస్కర్‌నాయక్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్పీఆర్, మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం, అభ్యాస్ టెక్నో స్కూల్‌లలో పనిచేస్తున్న పట్టభద్రులను పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి గురువారం కలిసి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

మల్లన్నను మండలికి పంపాలి

మాడుగులపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ కోరారు. గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మోహన్, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు: తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న నాగార్జునసారగ్ టీం ఇంచార్జ్ రవి, మట్టారెడ్డి ఉన్నారు.

తీన్మార్ మల్లన్నకు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

మిర్యాలగూడ అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తమ మద్దతు ఉంటుందని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎండి.జలీల్ బాబా, చెన్నబోయిన నరసమ్మ, శాంతికుమారి, తదితరులున్నారు.